Reg. No. 757

అభినవసరస్వతి

యను నొక మాసపత్రిక.

నాగరఖండ స్వర్ణకారవ్యవహారాది బహుగ్రంథకర్తయగు
జనపాటి పట్టాభిరామశాస్త్రిచే
ప్రచురింపఁబడుచున్నది.

జనపాడు.

సంపుటము 22 { 1930 సం॥ జూన్ నెల } సంచిక 3

విషయములు.

చందానిర్ణయము సంవత్సరమునకు

ప్రధానపోషకులకు	రు 25 0 0	సహాయులకు	రు 5 0 0
పోషకులకు	రు 10 0 0	చందాదారులకు	3 0 0

Printed at the Chandrika Press, Guntur,
and published at Janapadu by the Editor, Astavadhani
Janapati Pattabhirama Sastry,
author of Nagarakhandam, Swarnakaravyavaharam
etc., etc.

ప్రధానపోషకులు.

౧ శ్రీ శ్రీ జగద్గురు అభినవోద్దండ విద్యారణ్య భారతీస్వాములవారు, హంపి.
౨ శ్రీ శ్రీ జగద్గురు అభినవోద్దండ విద్యానృసింహ భారతీస్వాములవారు, పుష్పగిరి.
౩ శ్రీరాజా పరాంకుశరావు దేశాయిగారు. రూడవరం.
౪ రామసింగుగారు - నెల్లుట్ల.
౫ ఇనిగాల వెంకటధర్మారెడ్డి సర్దేశముఖుగారు - అక్కనూరు.
౬ తంగెడ నరసింహారావుగారు, కరణం, పోల్కంపాడు.

పోషకులు.

రాజా వెంకటాద్ర్యప్పారావు, బహద్దరు జమీందారుగారు - [illegible]
గూడూరి వీరసాంబశివరావు సర్దేశపాండ్యాగారు, మానకొండూరు
జాగర్లమూడి కుప్పుస్వామినాయుడుగారు, కారంచేడు
నెల్లుట్ల నరసింహారావుగారు, జనగాం
లింగాల వెంకటరెడ్డి దేశముఖుగారు, కుందవరము
రంగాచార్యులుగారు, ముక్త్యారు, దేశముఖు, కసీదుపల్లి.
చారబుడ్డి రత్నారెడ్డిపటేలుగారు, న్యాలపోగుల
రామయాంబికా పుస్తకభాండాగారము, లక్ష్మీనర్సాపురము
టి. లక్ష్మణసింగుగారు, జనగాం
౧౦ రాజా మంత్రిప్రగడ వెంకటహనుమంతరావుగారు, లింగగిరి.
౧౧ పిశుపాటి వెంకటనారాయణశర్మగారు, కరవది
౧౨ శ్రీ శ్రీ జగద్గురు అభినవ విరూపాక్ష పీఠాధిపతులు, దుర్గంవూరు.
౧౩ శ్యామాపంతుల వెంకటేశ్వరరావుగారు, తహశీల్దారు, ఆరుమూరు.
౧౪ కొత్వాలి వెంకటేశ్వరరావుగారు, సంగెం
౧౫ లింగాల రంగారెడ్డి దేశముఖుగారు, గణపురం,
౧౬ రాజా కందుకూరు బాలసూర్యప్రసాదరావు బహద్దరు, జమీందారుగారు - [illegible]
౧౭ హనుమంతు కిషన్‌రావు దేశముఖ్ గారు, జగితాల.
౧౮ మరికాల వెంకటేశ్వరరావుగారు. పరకాల.

సహాయులు

౧ మెదక్ కిషన్‌రావు దేశముఖుగారు, నల్లపల్లి
౨ వీరకాయల హనుమంతరావు దేశపాండ్యాగారు, రాయగిరి
౩ లక్ష్మీనరసింహస్వామివారు, యాదగిరి
౪ నెల్లుట్ల కేశవరావు దేశముఖుగారు, షాపురం.
౫ వావిళ్ల వెంకటేశ్వరశాస్త్రిగారు, చెన్నపట్టణము.
౬ పెద్దిభట్ల వీరయ్యగారు, ప్లీడరు బెజవాడ
౭ తిప్పరాజు కామేశ్వరరావుగారు, కరణం, దుగ్గిరాల

అభినవసరస్వతి.

సంపుటము ౧౨ { జానపాడు — ప్రమోదూత సం॥ జ్యేష్ఠమాసము } సంచిక. 3

సంస్కర్తల ప్రతిభ.

భారతవర్షమున మిక్కిలి చిత్రమును హాస్యాస్పదము నయిన యుగ మారంభమయినది. ప్రజల కంతకంతకు శాంతి యభివృద్ధి యగుటకు బదులుగ నశాంతి పెరుగ సాగినది. ఏనాటి కేవిపత్తు వచ్చునోయని భయపడవలసిన ట్లున్నది. ఇందులకు గారకు లెవరు? మనవారే! ఈ విషయము తలచినపుడు మాత్రము దుఃఖము కలుగుచున్నది. వీరెవరు! సంస్కరణ పరాయణులు. వారికిగల శక్తి యేమి? అల్లరి. వీరి పరమావధి సంపూర్ణ స్వాతంత్ర్యము. వీరి కాపదమున కర్థముమాత్రము తెలిసినట్లు తోచదు. వారిసంఖ్య యెంతయో వారు గుర్తెఱుగరు. పిల్లి కండ్లుమూసికొని పరులు తన్నుజూడలేదని యనుకొను విధమున దాము తలచినట్లు పరులుగూడ దలచుచున్నారనియు దాముచేసినట్లే పరులు చేయుచున్నారనియు వారి యభిప్రాయము. అందుచే దమమాటలందు మెజారటి కలదనియే వారి నమ్మకము. ఇతరులకు దల లున్నను విచారింపగూడదని వారి మనోరథము. శారదాబిల్లు ప్యాసుకానున్న సమయమున ననుకూలముగా వచ్చిన సంతకములు 10 యును బ్రతికూలముగావచ్చిన సంతకములు 128495 యును నయియున్నవి. ఈ యంకెల నాంధ్ర పత్రికాదులు ప్రచురించియుండలేదు. ఎందులకన బిల్లెంతచిత్రముగ ప్యాసు చేయబడినదో ప్రజలందఱకు విశదమయినచో వారి వాదమునకు హాని. ప్రజాభిప్రాయమును నొక్కిపెట్టి యెంతకాలము వట్టిపాటలు పాడగలరో తెలియదు. పోనిండు. శాసనమయిన తరువాత వారియూహకు మించి యాసేతుశీతాచలమును గలుగుచున్న మహాసంచలనమును జూచియైనను వారిచూపు మరల్చుకొనలేకున్నారు. వారి కుండేటికి మూడే కాళ్ళు. భారతస్త్రీలు యథేష్టాచరణ చేయుటయే స్వరాజ్యమని మన సంస్కర్తల తలంపు. స్వమత ప్రచారముచేయుటకు వారు వేఱు నియమములను బాటింపక వారి చేతగల సాధనముల నన్నిటిని బ్రయోగించెదరు. వారికి ఋజుమార్గము మాత్రము

పనికిరాదు. భావి స్వరాజ్యమున నెట్టి శాసనము లేవిధమున సిద్ధము చేసెదరో మచ్చు చూపవలెఁగదా? అదియే శారదాగారి వివాహశాసనము. స్వరాజ్యసిద్ధి యయినది.

మన కాంగ్రెసు బహువత్సరములనుండి శ్రమపడుచున్నది. ఏల? మనకుఁ గల హక్కు లెక్కువకావలెనని. ప్రథమమున నియమము లేమి? కాంగ్రెస్సున వివిధజాతిమతములవారి సమష్టి రూపమగుట రాజ్యాంగార్థకములలో అనేక ముఖ్యముగాఁ బనిచేయుట కవసరమగుటచే సాంఘిక మతవిషయములలో జోక్యము కలిగించుకొనఁగూడదని. శాసనసభలనున్న వారి స్థితి విచారించెదము. అది కాంగ్రెసువంటు వంటిదే. ఆంధ్రార్యసామాజికులు బ్రహ్మసామాజికులు క్రిస్టియనులు మహమ్మదీయులు మొదలయిన లెక్కలేని మతములవా రున్నారు. వారివారి యాచారములకును భావములకును ప్రాముఖ్యము కావలెనని తలఁచెదరనుటలో సాహసములేదు. అందఱకును సమానబాధ్యతయు నవసరమును గలిగినది యార్థికసమస్య. చేతిపనులు వర్తకము వ్యవసాయము మున్నగు విషయములు సద్యస్స్వలోద్ధారకము లయినవి యెన్నియేని కలవు. వాని యభివృద్ధి వారి సామర్థ్యముచేఁ గలిగించిన సమస్తనుతుల వారికి నానందము కలుగఁగలదు. అట్లుగాక బ్రహ్మసామాజికులు గుడులు కూలఁగొట్టవలెననియు నార్యసామాజికు లందఱును గలిసి వివాహము చేసికొనవలెననియుఁ జట్టములు చేయింప యత్నించినచోఁ బ్రజలలో వారు సాధింపఁదలఁచిన మైత్రి తత్క్షణమే కుదురును. రాజనీతి ననుసరించి చూచినను దమసంఘమున భేదము పుట్టించుకొనుట కేవల మవివేకము — మననాయకులచే నొకచెంప సంపూర్ణస్వాతంత్ర్యము కలుగవలెనని కోరుచు నిదివఱకు బ్రిటిషుపాలకు లిచ్చినట్టియు నప్పుడప్పుడు జ్ఞాపకము చేయుచున్నట్టియు మతస్వాతంత్ర్యముకూడ గోదావరిని ద్రోయుటకుఁగాను మతమునకుఁ బ్రాణాధారమయిన వివాహవిధిని విచ్ఛేదముచేయు శారదావివాహశాసనము సిద్ధముచేయఁబడినది. కొండనాలుకకు మందువేయ నున్ననాలుక యూడిపోయినది.ఇందులకుఁ గారకులు చాల గొప్పవారే — మహాత్ముఁడు గాంధి; పండితుఁడు నెహూర్రు- ఏతాదృశులు మతికొఱదఱను వీరికి దూరపుచూపు పోదా! భగవంతుఁడు వివేకము ప్రసాదింపలేదా! అన్నియును గలవు. ఇట్టి విపత్తునకుఁ గారణము యుగాధిపతియొక్క మహిమ కావలె. శ్రీరాము శరణ్యమునకుఁ బంపుటకుఁ గైకనావేశించిన వారే మన పెద్దలఁ బట్టి యుందురు. లేకున్న వారికిఁ దలలులేవా? పాపము శమించును గాక — పరమేశ్వరుఁడు వారికిఁ బశ్చాత్తాపము ప్రసాదించును గాక —

సనాతనధర్మప్రబోధము.

——(.౦.)——

(లోకుర్తి రాఘవాచార్యులు - కోడంగలు - నైజాం)

హిందూమతము పవిత్రమును నీతిబోధకమును సకలచరాచర ప్రపంచరక్షకుఁడగు పరమేశ్వరునకుఁ బ్రీతిపాత్రమును నఖిలపురుషార్థసాధకమును నని మనపూర్వీకు లంగీకరించుటయే కాక ద్వీపాంతరవాసులలోఁగూడ మన యుత్తమగ్రంథము లనేకము నియమముచేఁ బఠించువారు గలరు. ఇట్టి పరమోత్కృష్టమైన హిందూ (సనాతన) ధర్మకల్పతరువును సంఘసంస్కార పిశాచగ్రస్తులును నపర భాషాజ్ఞానశూన్యులును పాశ్చాత్యభాషావేషభూషితులును నగు పుణ్యజనులు మొదలంటఁ బెఱికి విధవావివాహ ప్రౌఢావివాహాస్పృశ్యతానివారణాదికముల బోధించుచు స్వయ మాచరించుటయే కాక ప్రభుశాసనములఁగూడఁ జేయింపఁ బ్రయత్నించుట యెంతహాస్యాస్పదమో యెంతదౌర్భాగ్యసూచకమో యోజింపవలసియున్నది. మనలోఁ గొందఱు కొన్నివత్సరములనుండి స్వధర్మాభివృద్ధియే ముఖ్యకర్తవ్యముగ భావించి తదుత్తేజకములైన పత్రికలను బుస్తకములను మహాప్రయాసచేఁ బ్రచురించుచు యథాశక్తి బోధించుచు విముఖులైన విద్వాంసులఁ బ్రోత్సహించుచు వారణాసిలో నఖిలభారతవర్షీయ బ్రాహ్మణమహాసమ్మేళనమును గలుగఁజేసి యమ్మహాసభలో సర్వసమ్మతములును ముఖ్యములును నగుతీర్మానములను విద్వద్వరేణ్యులచేఁ గావింపఁజేసి జయప్రదంబుగ మంగళమును గావించిరి. ఇట్టి యుత్తమోత్తమకార్యనిర్వాహకులగు నట్టివారిని విద్యాహీనులును రిక్తులును నగు నాబోటులు మాటిమాటికి నభినందించుటయే కాక నిత్యాహ్నికములో వారికందఱికి సర్వేశ్వరుఁ డాయుశ్శ్రేయస్సులు ప్రసాదించుఁగాక యని ప్రార్థించుచున్నారనిన నతిశయోక్తి కాఁజాలదు. కాని యమ్మహనీయులింతవఱకుఁ జేసిన కృషి యంతయుఁ గలి ప్రాబల్యముచే నుద్యోగపర్వమువఱకే యగుట నిఁక యుద్ధపంచకమే మిగిలియున్నదని వ్రాయుట కెంతయుం జింతిల్లుచున్నాను. అందుఁ బ్రథమమగు భీష్మపర్వము వివాహవయోనిర్ణయశాసనమే యనవచ్చును. ఉపన్యాసకులు విద్వాంసులు వైదికులు పౌరాణికులు మొదలుగాఁగల విరక్తిమార్గావలంబి సనాతన ధర్మరతులు యలక్ష్యభావముచేతనే చాలమట్టు కిది యిట్లయినదని నాయభిప్రాయము. ఏతద్విషయమంతయు వార్తాపత్రికల పాఠకుల కందఱికిని గ్రొత్తదిగాదు. విదితమే. దీనిని గుఱించి విచారించుట గతజలసేతుబంధనము వలె నిష్ప్రయోజనము ప్రాయసైన శాసనమును రద్దుచేయుట కిప్పుడు ప్రతిమనుజుఁడును బ్రయత్నింపవలయును.

నేనొక్కఁడనే యీకార్య మెట్లు నిర్వహింపఁగలనని సంశయింప నవసరము లేదు. ఎందులకందురా? విన్నవించెద. పూర్వమందు మనమతమున కుద్ధారకులగు శ్రీమచ్ఛంకరాచార్య విద్యారణ్య ప్రభృత్యనేక మహామహులు ప్రప్రథమమున నేకాంగులయియే యుండియు నాసేతుహిమాచలము తమ సదభిప్రాయాంకురములను నాఁటిరని వారి చరిత్రములే దశదిశలయందుఁ జాటుచున్నవి. కనుక వారొక్కరే యుండిరిగదా! ఇట్లనేకోదాహరణములు గలవు. ఎవ్వరారంభదశయందు సాహసింతురో వారు పూర్వోదాహృత మహనీయుల సత్కీర్తి బడయఁగలరని నమ్ముచున్నాను. కావున మనముగూడ నొక్కరమే యీ యారంభధర్మ సంగ్రామములో దిగి యథాశక్తి పోరాడిన పక్షమున మన మిత్రబాంధవులును ధర్మాభిమానులును నూరకుందురా? ఎన్నఁడును నట్లు కాఁజాలదు. అందఱును మనకు సహాయముఁ జేయ నడుముకట్టుదురు. ఇదియునుంగాక మనపూర్వికులవలె మనము స్వబుద్ధిచేఁ బరాక్రమింపవలసిన క్లిష్ట సమస్య తటస్థింపలేదు. ఎందుకనఁగా నిదివఱకే మన భరతమాతకు సత్పుత్రులనేకు లుదయించి సనాతన ధర్మోద్ధారమును సల్పుచున్నారు. వారల ననుసరించినఁ జాలును. మనయత్నము సఫలమగును. అట్టి మహానుభావులు మన కండగా నున్నప్పుడు మనమేల నిద్రనుండి మేల్కాంచఁగూడదు? మఱియు నూతనముగా నుద్భవించిన బ్రహ్మోర్య దివ్యజ్ఞానాది సమాజముల నేల నిర్మూలించఁగూడదు? అనఁగా మన సనాతన ధర్మము యొక్క రక్షణమే తద్విరుద్ధమతముల నిర్మూలనము. ఎట్లనఁగా సూర్యప్రకాశము రప్పించుటయే యంధకారము నశింపఁజేయుట. "ధర్మోరక్షతి రక్షిత" యను న్యాయానుసారము మనధర్మమును మనము రక్షించినఁగాని మనల ధర్మము రక్షింపదు. లెండు. ధర్మాగ్రహమును బూనుఁడు. కాశీక్షేత్రమునందు విశ్వనాథకరుణాపాంగసంగతిఁ బ్రశస్తతమంబగు వర్ణాశ్రమస్వరాజ్యసంఘమునందుఁ బ్రవేశింపుఁడు. ప్రవేశించి ధర్మవీరదళము వృద్ధిచేయుఁడు. తత్ప్రచారార్థమై మీధనము వినియోగింపుఁడు. మన వర్ణాశ్రమధర్మిష్ఠులఁ బ్రోత్సహించి శాసనసభల కెక్కింపుఁడు. సంఘసంస్కారులకు మీవోట్లనీయకుఁడు. వారిని సమీపమునకు రానీకుఁడు. వారిమాటలు వినకుఁడు. వర్ణాశ్రమ ధర్మబోధక పత్రికలఁ బోషింపుఁడు. ధర్మవిరోధుల బహిష్కరింపుఁడు. గవర్నమెంటువారికి విన్నవించుకొని దుశ్శాసనములు రద్దుచేయింపుఁడు. యథాప్రకారము వేదవిహితవివాహములఁ గావింపుఁడు. శారదాశాసనమును తిరస్కరింపుఁడు. ధర్మశాసనము పరిపాలింపుఁడు. ధర్మ ప్రబోధము గావింపుఁడు. మీ సామర్థ్యమంతయు ధర్మరక్షణకై వినియోగింపుఁడు. హఠాగ్రహమును బూనకుఁడు. వర్ణాశ్రమ ధర్మజ్ఞులఁ బిలిచి యుపన్యాసములు చెప్పించి తమ శక్తికొలఁది వర్తిల్లుఁడు.

ఆంధ్రదేశ వర్ణాశ్రమ ధర్మసభ
స్త్రీశాఖ, బెజవాడ.

మర్గాబుషికుల విద్యాలయ స్థాపకురాలగు రాయప్రోలు
శేషసోమిదేవమ్మగారిచే నీయఁబడిన
స్వాగతోపన్యాసము

సతీమణులారా !

ఇచట మనమందఱము సమావేశమై విచారింపవలసిన విషయము లేవియో మన యధ్యక్షురాలగు శ్రీమతి యిందుమతీదేవిగారు వారి యుపన్యాసమునందుఁ దెలిపెదరు. నేను విశేషించి చెప్పనవసరములేదు. వారు మనసభ కధ్యక్షపదవి నంగీకరించినందులకు మనకృతజ్ఞతను దెలుపుచుఁ గొన్ని విషయములనుగూర్చి మాత్రమే నేను ముచ్చటించెదను. సావధానముగ నాలింపుడు. అనాదికాలమునుండియు ధర్మబద్ధులైయున్న భారతీయులు సర్వవిధములగు శ్రేయస్సులను సమకూర్చుకొనుటకు బాలికావివాహములే యవశ్యానుష్ఠేయములని ధర్మశాస్త్రములయం దతీంద్రియద్రష్టలగు మహర్షు లపౌరుషేయములగు శ్రుతులననుసరించి విధించియున్నారు. బాల్యవివాహముల ప్రాశస్త్యమునుగూర్చియు యువతీవివాహముల వలని యనర్థములనుగూర్చియు నాచేఁ బ్రకటింపఁబడిన బాల్యవివాహచంద్రికయను గ్రంథమును బఠింప మిమ్ముల వేఁడుచున్నాను. ఇంతవఱకు స్త్రీయొక్క ధర్మములను రక్షించుభారము పురుషులపై నుండుటచే స్త్రీలు సభలకెక్కి తమధర్మములఁ గూర్చి తాము చెప్పుకొనవలసిన యావశ్యకత లేకుండెను. కాని యీకాలమున స్త్రీల కత్యంతప్రాణప్రదమైన వైవాహిక ధర్మమునకు భంగమువచ్చునట్లు కొందఱు పురుషులు చేయుటచే ధర్మరక్షణమునకై నావంటివారు సభలకు వచ్చి మొఱబెట్టుకొనవలసివచ్చినది. ఆపత్కాలమం దెట్టిమహాపతివ్రతలైనను రాణివాసస్త్రీలైనను దమయభిప్రాయములను వ్యక్తపఱచవలసినవారే. ద్రౌపది మహాపతివ్రత. వస్త్రాపహరణసమయమున భీష్మద్రోణాద్యాచార్యులతోను ధృతరాష్ట్రాది మహారాజులతోను నిండియున్నసభలో ధర్మవ్యతిక్రమమునుగూర్చి స్ఫుటముగాఁ బ్రశ్నించియు ధర్మరక్షణముఁ జేయ నసమర్థులై యుండిరని తెలిసికొని సర్వశరణ్యుఁడగు శ్రీకృష్ణపరమాత్మను వేడికొని మానసంరక్షణము గావించుకొనియెను.

ఆనాఁడొక్కరమణీమణికిఁ గలిగిన ధర్మభంగ మీనాఁడు భారతరమణీమణుల కందఱకుఁ గలిగినదని నమ్ముఁడు- ఆనాఁడెవఁడు రక్షించెనో యీనాఁడు నతఁడే రక్షించితీరును. కాని ప్రతివ్యక్తియు- భగవంతుఁ డిచ్చిన శక్తినంతటిని వినియోగించి ప్రయత్నించి ధర్మరక్షణముం జేసికొనవలయును. ఫలమిచ్చుభారము భగవంతునిపైఁ బెట్టవలయును.

ధర్మములన్నిటిలో స్త్రీధర్మము లత్యంతశ్రద్ధతో గౌరవముతోఁ గాపాడుకొనఁ దగినవి.- అన్నిటికిమూలము స్త్రీయని వక్కాణింపఁబడియున్నది. అన్నియాశ్రమములకు గృహస్థాశ్రమ మాధారము. గృహస్థాశ్రమమునకు గృహిణి యాధారము. కావున స్త్రీధర్మము సర్వదా సంరక్షింపఁదగియున్నది. స్త్రీలు చెడినచో వర్ణసంకరమగు, వర్ణసంకరమైనచో భారతజాతి నశించును. కావున స్త్రీపురుషు లెవరేప్రయత్నముఁ జేసినను భారతజాతి నశింపక తొల్లిటివలెనౌన్నత్యమునకువచ్చునట్లు చేయవలయును. ఇపుడు స్త్రీలుచెడుట కేమివచ్చినదందురేమో? వినుడు- ఇపుడువచ్చినది శారదావివాహశాసనము. దానివలన మీ కేమిహాని యందురా? 14 ఏండ్లకు లోపల బాలికలకు వివాహముచేయరాదట చేసినచో శిక్షవిధింతురట. మనదేశములోఁ దఱచుగా 12, 13, సంవత్సరములమధ్యమునఁ గన్యలు రజస్వలలగుదురు. రజస్వలా వివాహము లశాస్త్రీయములు ధర్మవిరుద్ధములు నరక కారణములు. అట్టివివాహములు ప్రబలియున్న దేశములయందు స్త్రీలు స్వేచ్ఛాప్రవర్తనులై సంఘమునంతటిని సంకటములలోఁ ద్రోయుచున్నారని గ్రంథకర్తలు వ్రాయుచున్నారు. అంతవయస్సువచ్చినవారు తమంతటఁదామె యిచ్చవచ్చిన వరుని బెండ్లాడుటయో పెండ్లే వద్దని యథేచ్ఛగఁ దిరుగుటయో సంభవించును. ఇచ్చవచ్చినట్లు పెండ్లాడనిత్తుమేని కష్టముసుఖము మంచిచెడుగు నెఱుఁగనిబిడ్డ పైపూతలకు భ్రమిసి యేజాత్యంతరునో వివాహమాడును. లేదా వివాహమాడదు. ఎటులయినను వర్ణసంకరము జాతినాశముఁదప్పవు.

అవివాహితలుగనున్నచోఁ బడుపాట్లు సంఘమునకుఁగలుగు కీడు నట్టివారున్న దేశస్థులు వ్రాయువ్రాతల వలన మనము తెలిసికొనఁ గలము. ఆదేశములు చాలనుపద్రవ స్థితిలో నున్నవని తెలియుచున్నది. స్త్రీ లవివాహితలుగ నున్నందునను పురుష వృత్తుల నవలంబించుటచేతను పురుషులకు వృత్తులులేకయు సంసారములులేకయు సంఘమున కుపద్రవములు గలుగుచున్నవట- రజస్వలా వివాహములు చేయవలెనను వారు స్త్రీవిద్యాభివృద్ధిని స్త్రీస్వాతంత్ర్యమును పురుషులతో సమానాధికారమును గోరుచున్నారు. బాల్యవివాహములాచరించినను స్త్రీవిద్యాభివృద్ధికేమి యాటంకములు కలవో

తెలియుటలేదు. స్త్రీ విద్యయనఁగా నింగ్లీషు విద్యయనియు దాని యభ్యాసమనఁగా బి. ఏ నో యం. ఏ. నో ప్యాసగుటయు ననియొడు భ్రమచే మనవారిటు లనుచున్నారే కాని నిజముగ విద్యయన దేశభాషలలోను సంస్కృతమందును బురాణాదులు పఠించి యందుఁగల జ్ఞానమార్జించుటయే యని మనము నిర్ణయించుకొందుమేని యట్టివిద్యకు బాల్యవివాహము లాటంకములు కావని మనవిచేయుచున్నాను. ౬ సంవత్సరముల వయసునుండి పదివత్సరముల వయసువఱకు నుపాధ్యాయులవద్దఁ జదివింపవచ్చును. అనంతరము తండ్రిలోనగు వారివద్దఁ జదువవచ్చును. అనంతరము భర్తవద్దఁ జదువవచ్చును. అంతియే కాని యెవరివద్దఁ బడితే వారివద్దఁ జదువరాదు. స్త్రీవిద్య సద్గృహిణిని సిద్ధము చేయునదిగ నుండవలయు. కావున స్త్రీలకుఁ బాతివ్రత్యధర్మము గృహకృత్య నిర్వహణము లజ్జ దైవభక్తి పరోపకారపారీణత శిశుపోషణము పశుపోషణము మొదలగునవి నేర్పవలయును. దేశభాషావిజ్ఞానమందును మాతృభాషయందును నిట్టివిషయము లనేకములు దెలుపఁబడియున్నవి "న స్త్రీస్వాతంత్ర్యమర్హతి" యనెడుసూక్తి యనుభవజ్ఞులు త్రికాలవేదులగు వారు చెప్పినది. స్త్రీలకు స్వాతంత్ర్యము కావలయునను వారికిఁ బ్రపంచజ్ఞానమున్నట్టు తోచదు. సృష్టిలోఁ గలభేదమునను సరించి స్త్రీ పురుషు నాశ్రయించి యున్నది. ఇట్లాశ్రయించి యుండుటయే ధర్మమని శాస్త్రములు బోధించుచున్నవి. అట్టియాశ్రయముకలవారే సుఖించుచున్నారు. ఆశ్రయముకంటె నాశ్రయించునది భిన్నము- ఆశ్రయాశ్రయీభావము పరస్పర సుఖావహము గావున స్త్రీలు స్వతంత్రలై వర్తింపక స్వపురుషు నాశ్రయించి సుఖింపవలయునని కోరుచున్నాను. సృష్టిలోలేని సమత్వము మనము కోరినవచ్చునదికాదు. స్త్రీస్వాతంత్ర్యమును గోరువారు పురుషులకు వలెనే స్త్రీలకు సమాజముల నేర్పఱచుచున్నారు. ఇట్లేర్పఱచుటచే స్త్రీలు తమయర్హవిధులను జేయక తప్పుత్రోవలు త్రొక్కుచున్నారు. దేహపరిశ్రమాదులు కావలయునందురా, మీ గృహకృత్యముల సేవకుల కొప్పఁజెప్పక మీరే నిర్వర్తించుకొనుడు. కాలక్షేపము కావలయునందురా, పురాణములందలి పతివ్రతాశిరోమణుల చారిత్రములం జదువుడు మీపిల్లలచేఁ జదివింపుడు. స్త్రీజీవితనాటకమునకు గృహమే నాట్యరంగము. భర్తయే సూత్రధారి- సంతానమే నటకులు- ఈనాటకమునఁ దనయర్హకృత్యములఁదాను నిర్వర్తించుచు స్త్రీబ్రహ్మానందమనుభవింపవచ్చు. ఇట్టిపవిత్రమైన స్త్రీధర్మములన్నియు బాల్యవివాహములయందే సాధింప సాధ్యములగును. రజస్వలా స్వేచ్ఛావివాహములయందీధర్మములన్నియు భ్రష్టములగును. మనదేశమందు రజస్వలా వివాహము లంగీకరించిన

జాతులయందును స్త్రీలు స్వతంత్రులై తమ పతుల వరించుటలేదు. పూర్వకాలమున క్షత్రియులలో స్వయంవరమున్నమాట వాస్తవమే. కాని యచట నొకరహస్యము మనము గమనింపఁదగియున్నది. ఉదాహరణముగ సీతాకళ్యాణమును దీసికొందము. అచట సీతకు వరునినిర్ణయించుటలో జనకమహారాజు శివధనుస్సు నెక్కుపెట్టువానికి సీతనిత్తుననెను. చూచితిరా? శివధనుస్సును బాహుశక్త్యంశసంభూతుఁడును, సత్క్షత్రియకుల ప్రసూతుఁడును నగువాఁడుతప్ప నితరులెవ్వరునద్దానిని ముట్టనుగూడ సమర్థులు కారని తెలిసియే యట్లుచేసిరి. అట్లే ద్రౌపదీస్వయంవరమునను మత్స్యయంత్రమును గొట్టఁగలవాఁడు సత్క్షత్రియకులసంజాతుఁడు తప్ప నన్యుఁడుండఁబోఁడని తెలిసియే ద్రుపదమహారాజట్లుచేసెను. ప్రతిష్ఠలు చేయని స్వయంవరములలోను క్షత్రియులు తమ పిల్లలకు స్వయంవరములు ప్రకటించుటలోఁగూడఁదమతో సమానకుల గౌరవములు కల వారినే పిలుచుచుండెడివారు. కానియిప్పుడన్ననో తనయిచ్చవచ్చినవరుని వరింపును న్నచో సర్వసామాన్యమైన లక్షణములఁజూచియే వరింపఁగలుగునుగాని యంతకన్న నెక్కువ పరిశీలన బాలిక చేయఁజాలదు. ఏ ప్రౌఢయైనను రూపమో వయస్సో ధనమో విద్యయో యున్నదని కులగౌరవములఁ బాటింపక వరించును. దాన వర్ణసంకరమగును. కావున నీవిషయములన్నియుఁ బరిశీలించి రజస్వలా వివాహము లస్వర్గదాయకములనియు ద్విజులలోన నవి నిషిద్ధములనియు నట్టివివాహములే చేసి తీరవలయుననుట ధర్మవిరుద్ధమనియు మనదృఢాభిప్రాయమును బురుషులద్వారమునఁ బ్రభుత్వమువారికిఁ దెలుపవలయునని విన్నవించుచున్నాను. స్త్రీధర్మములఁ గూర్చి విశేషముగఁ దెలిసికొనఁగోరువారు నాచే రచింపఁబడిన సతీధర్మసంగ్రహమును బఠింపవేఁడుచున్నాను.

శారదాబిల్లు నిరసనము

(తంగిరాల జగన్నాథశాస్త్రి)

శా॥ ఆశీతాచల సేతుమధ్యగత దేశావిర్భవం బాది స
ర్వాశామండలమండనాయిత యశఃప్రాగ్భారముం గాంచి యా
కాశంబంటి వెలింగె హైందవుల ప్రజ్ఞాజ్యోతి. యిద్దానికిన్
నాశోత్పాతము తెచ్చి యోగలిగె నెన్నన్ నేటికాలంబునన్॥

మ॥ స్వకులాచారము లెన్నఁగాఁ బడినఁ బుచ్చన్ జేసి నాంగ్లేయ వి
ద్యకు దాసత్వమునం గువారలసుమార్గన్ స దియుంబంద రిం
తకు నవ్వారికి నడ్డమై నిలచి యీధర్మమ్ము రక్షించువా
రకలంకాత్ములె లేమి వారికి సఖ్యంజేయు కాంతాళి యే॥

మ॥ గామిణి నెంతయు నాంగ్లనాగరకతా దాస్యంబుగై కొన్నవా
రు మహాత్ముల్ గృహమందుఁ బూర్వమున విద్రోహంబు మాటన్నఁగ
వముచేఁ గుందెను కాంతలంగ పరి దా పాలించుమన్నారు నే
మములన్ గొన్నిటనైనఁ గష్టము వహింపన్ బోక చిత్తమ్ములన్।

మ॥ రమణీరత్నము కాదె జాతికిని మూలం బామె శుద్ధాత్మయై
యమరన్ జాతియు శుద్ధమై తనరు నన్యాయంబు గాకున్న యీ
రమణీలోకము గూడఁ బాడగుట కారా యత్నముల్ సేయు నీ
చమతుల్గొందఱు కల్గి రన్న యెడలన్ సైరింప మానమ్మునన్।

మ॥ అకటా వారలుగూడ నెంతయును విద్యాయుక్తులై యుండి జా
తికి క్షేమంబును గోరు వారలయినన్ దేశంబు నాశంబు త
ప్పక కాంచుం గద వారియత్నముల దౌర్భాగ్యంబు గాదే. వినా
యకునిం జేయఁగఁ గోతియయ్యె ననుసామ్యం బిద్ది చర్చింపఁగన్॥

శా॥ స్వాతంత్ర్యంబది లేకయున్నదఁట! నిచ్చల్ దానిచే సుంతయున్
జాతుర్యంబు నొసంగువిద్యలను బ్రిజ్ఞుల్ గాంచరాదంట యి
ప్పాతిత్యంబున సాగుచున్నదఁట యుద్వాహంబు బాల్యంబునన్
జేతోవీథిఁ గలంచుచుండెనఁట యిస్సీ యద్ది మావారికిన్॥

మ॥ బలహీనంబగు సంతతింగనుచు దౌర్భాగ్యంబు దేశమ్మునన్
బలయంజేసెను నీవివాహము లిఁకం బ్రౌఢావివాహమ్ములన్
సలుపంగావలె సల్పకున్నయెడ శిక్షాపాత్రులన్ జేయఁగా
వలెనంచున్ స్మృతి సల్పువారలఁట సంభావింపఁగా శక్యమే॥

మ॥ చనునే? భారతకామినీమణులకున్ స్వాతంత్ర్యభావమ్ము లే
దని మౌర్ఖ్యంబునఁ బల్కఁ? వారలకు నన్యాయంబు గావించిరే
ఘనులౌ పూర్వులు? మీ రెఱుంగనివొకో గార్హస్థ్యధర్మంబులం
దున నవ్వారికొసంగినట్టి తగు నుద్యోగంబు లేపాటివో॥

మ॥ జలజాతేక్షణ దేకదా! గృహమునన్ సర్వాధికారంబు? వా
రల కేలోపముగల్గె స్వేచ్ఛకిఁక వీరల్గోరు స్వాతంత్ర్య మెం
దుల వర్తించునొ? గేహలక్ష్ములయి యొందున్ గౌరవంబందుచో
నలఁతం బొందఁగనేల వీరలిటు లత్యంతంబు చిత్తమ్ములన్॥

మ॥ చదువంగావలెనంచుఁ బల్కెదరు హెచ్చౌపేర్మి నాంగ్లేయమున్
సుదతీలోకము నేర్చుచో ఫలము కాసున్ వీసమున్ గల్గునే
చదువంజెల్లును మోక్షమార్గముల విజ్ఞానంబు నార్జింప న
భ్యుదయప్రాప్తికి విద్యలో నకట! బాల్యోద్వాహ మాటంకమే॥

మ॥ తలఁపన్ శైశవమందుఁ బెండిలులు సేఁతం బుట్టుచున్నారె దు
ర్బలసంతానము? దేనికైనను బ్రభుత్వం బన్యమైయుంటయే
బలమా కారణ మేమి చేసిరనఁగా భావ్యంబె? యీనాఁడె మీ
కెలమిం దెల్పఁగనేల యిచ్చుట ఫలం బిట్లయ్యెఁగాదే తుదిన్॥

మ॥ తరలింపంబడె సర్వసంపదలు స్వాతంత్ర్యంబు లేదయ్యెఁ బే
దరికంబబ్బెను జాతికంతకు యథార్థం బిద్ది కాదొక్కొ? యె
వ్వరికిం బూర్తిగఁ దిండిలేనితటి దౌర్భాగ్యంపుసంతాన ము
ర్వరయందున్ బలవత్తరంబగునె? సంభావింపుఁ డీరెల్లఱున్ ॥

గీ॥ మోముగడుగుట తడవుగాఁ బోయిఁ త్రాఁగు
నట్టికాఫియు నవలఁ దేయాకునీళ్ళు
ఫ్యాక్టరీ బియ్యముంగాక బలములేమి
కేమివలయు? బాల్యోద్వాహ మేమిచేసె॥

మ॥ ఎలప్రాయంబునఁ బెండ్లిసేయునెడ నొక్కింతైనఁ బ్రేమమ్ము వా
రలకుం దప్పకకల్గు నొండొరులపై రంజిల్లెడుంగూర్మి ని
శ్చలమై కాలవశంబునం దుదకు నాశ్చర్యంబుగానట్టి ని
ర్మలమా ధర్మము మార్చనేమిటికి దుర్మార్గంబు కాకుండినన్?

మ॥ వయసుంగాంచినకాంత తానయి వరింపంగోరు. నట్లాటచే
నియమం బింతయులేక భిన్నకులునేనిన్ నచ్చుచోఁ బొందు సం
శయమే? పొల్పఱుఁ బూర్వపద్ధతులు వర్ణైక్యంబు సిద్ధింపఁబోఁ
దయయో! సంకరవర్ణము ల్పెరుఁగు నత్యంతమ్ము లోకమ్మునన్

శా॥ ఐనం బొంగెదరేమొ ప్రేమభరితంబైనట్టి యుద్వాహముల్
గానన్ వచ్చెదునంచుఁ బశ్చిమమువంకంజూచుచో నూత వి
జ్ఞానంబబ్బఁగవచ్చు వారలకు నెంచం బెక్కు డైవోర్సు ల
న్యూనప్రేమవివాహసత్ఫలములే యోజింపుఁడయ్యా బుధుల్

మ॥ బలవంతంబగు శాసనంబు తగునే ప్రౌఢావివాహంబులన్
గలదోషమ్ములు పెక్కులున్నయవి లెక్కింబెట్టఁగానేల కే
వల మీసంఘముయొక్కసేమము మదిన్ వాంఛించిరో వారికిన్
గలతాత్పర్య మెఱుంగఁగావలదె యొక్కండైన నిప్పట్టునన్

శా॥ దారిద్ర్యంబునమున్గు దేశమున సంతానమ్ము హెచ్చైనఁ బెం
పారన్ గష్టము లొక్కనింగనిన దాంపత్యంపు ధర్మమ్ములన్
కూరన్ రాదని కూడఁ బుణ్యమతులొక్కం డేదొ శిక్షాస్మృతిఁ
ధీరత్వమ్మున నల్ప న్యాయ్య మని సందేశింతు నవ్వారికిన్।

మ॥ కలకష్టంబుల మాన్ప నొక్కనికి శక్యంబౌనె యింకేల యీ
ఖలవేషంబులు? మద్యపానము మొదల్గాఁగల్గు నభ్యాసముల్
వలదంచున్ స్మృతి నల్పరాదె? బయలౌ బండార మప్రజ్ఞతే
సులభంబంచుఁగడంగి రీకృతికి నిచ్చో ధైర్యముం దాల్చుచున్॥

సీ॥ మద్యపాన మహోగ్రిమనుజాశనపిశాచిఁ
బారఁద్రోలుఁడు తూరుపారఁగొట్టి
నల్లమందు బిగింప నుల్లసిల్లెడు నిద్ర
నెగురఁగొట్టుండు దుమ్మెత్తిపోసి
స్వాతంత్ర్య మరికట్టిచంపు విద్యాశిథాన
ములను మార్పుఁడు మూలముం బెకల్చి
మోదమ్ముతో గ్రామముల్ పునరుద్ధార
ణమ్మొనర్పుఁడు కంకణమ్ము దాల్చి

గీ॥ అన్నమో రామచంద్ర? యం చవయుచున్న
వారికెల్లను వృత్తు లేర్పఱచికొనుఁడు
మఱలిరం డటుమీఁదట మతమునందు
వ్రేలుఁబెట్టంగ నోపుణ్యశీలులార!॥

మ॥ మతసంస్కారముపట్ల జోక్యము వహింపంబోము మేమన్న త
త్ప్రతినం బూర్తియొనర్పఁజూచెడిఁ బ్రభుత్వం బట్లుకాదేని మే
ము తిరస్కారముసేయనౌ నసుభయమ్మున్ వీడి యెల్లైనదు
ర్గతికిన్ రావగుదీని మాన్పుమనుచుం బ్రార్థింతు సర్వేశ్వరా!

ఇప్పటి హరికథలఁగూర్చిన యుపన్యాసము

(వా తా పి)

" కఱిదూపమును ధిక్కరించు తనదేహ కాంతులొకింత మఱుఁగుపడ నెఱ్ఱపట్టుచొక్కాయి నొకదానిని దొడుగుకొని సభామధ్యమున నున్న యుచితాసనమున నిలచిన కథకుఁడు "వాతాపి గణపతిమ్ భజేహం. వాతాపి గణపతిమ్ భజే" యని పాడుచు మెడనుండు పూలహారములల్లలాడ శిరముపై ముందుండు జుట్టుపిలక చిందులుద్రొక్క హస్తమునఁగల కంచుతాళము టక్కుటక్కుమనఁ బాదములనుండెడు గజ్జియలు ఘల్లుఘల్లురన కొంచెమోరగా వంగుచు నెగురుచుఁ జిందులుద్రొక్కుచు నేత్రహస్త పాదాభినయము లవలీలఁ జేయుచుండెను. ఉసిళ్ళతెరలవలె శ్రోతలరుదెంచుచుండిరి. స్త్రీలకొఱకుఁ బ్రత్యేకస్థల మమర్పబడక పోవుటచే స్త్రీపురుష భేదము లేర్పడకుండ నేల యీనినటు లెచ్చటఁ జూచినను జనులచేఁ గ్రిక్కిఱిసి యుండెను. తమపయ్యెదలపై యువకుల దృష్టులతి తీక్ష్ణముగాఁ బ్రసరించుచుండెనని వాలుఁగన్నులతోఁ గనుంగొనిన యువతులు తమ తమపైటలను సవరించుకొనుచుండిరి. సమయమునకే వచ్చితినిగదా యని సంతోషించి చూడవలసిన ముచ్చటలన్నియుఁ జూచుతావు లభించెనుగదా యని నెట్టిమొట్టి యాలోచనలతో నాద్యంతములు లేని యభిప్రాయములతోఁ గొనసాగని కోర్కెలతోఁ దలఁదూగుచుంటిని, నేనచ్చటికి వచ్చినతరువాతఁ గూడ ననేకులు వచ్చుటచే సభాసదుల కొకింతయొత్తిడి జలిబిలినలుగుఁడు బుడిబుడిలొట్టుపాటుఁ గలిగెనని వేఱుగాఁజెప్ప నవసరములేకయే మీరు గ్రహింపఁగలరని తలంచుచున్నాఁడను. పాపమొకలేమ లేవఁబోయి లేచుటకేదో

యాటంకముండుటచేఁ గాబోలుఁ బక్కున నవ్వెను. ఎందుచేత నవ్వెనని బహువిధాభిప్రాయముల నొందెదరేమో! యామెపైటచెఱఁగు పైనొకయువకుఁడు కూర్చుండుటచే నామె లేవలేకపోయెను. ఒకానొక యువకుఁడు లేచి యెచ్చటికో పోఁబోవుచుఁ దూలిపక్కనున్న యొక పైఁదలిభుజముపైఁ జెయి వైచి తనస్థూలకాయ మితురులపైఁ బడకుండ నాఁపుకొనెను. గణపతిప్రార్థనాయత్త చిత్తయగుటచేఁ గాబోలు నామె వానిచైదమును బరిగణింపదాయెను. ఇగిలింపులు సకిలింపులతో నిండి యుండిన యీమహాసభయందు బ్రక్కపోటులు సవరింతలుఁ దోఁగుడులుఁ ద్రోపులు లెక్కింపఁదగినవా? పాటింపఁదగినవా? —

నాయనలారా! సభామధ్యమునఁ గథకుఁడు చిందులు త్రొక్కుచు గణపతి ప్రార్థన ముగించెను. కొంచె మించుమించుగా పడెలూరకుండెను గాని మద్దెలమాత్రము మ్రోఁగి మ్రోఁగి మూఁడు ముక్తాయింపులతోఁ గాని ముగింపదాయెను. తదనంతరమా కథకుఁడు "నేను జెప్పంబూనిన నలచరిత్రకుఁ గథాక్రమంబెట్టిదనిన" యని సభాసదులకొకింత తన సంగీతమును జవిచూపి మరల నీక్రింద వ్రాయఁబడిన సీసమాలికను బాడఁజొచ్చెను.

సీ॥ ధర్మమార్గంబు వదలి నీచ కార్యంబులాచరించెడి విప్రు
లచటలేరు। గౌరవంబిడక యగౌరవ ప్రాప్తులౌ నవనీధనాధము
లచటలేరు। బేర సారములదావేళ నబద్ధంబులాడెడు కోమటు లచట
లేరు। మద్యపానమునఁ బ్రమత్తులై దుశ్చేష్టలాచరించెడి శూద్రు
లచట లేరు। సత్కథారస మానఁజాలక పరులమాటాడించు మానవు
లచటలేరు। నీరుకావులఁగట్టి నీరజాక్షులఁబట్ట నాసించు యోగీంద్రు
లచటలేరు। వేశ్యలగతినీతివిడిచి లంచంబుల నాసించునుద్యోగు లచట
లేరు। మంచిమాటలచేత మాయమందులపోసి యార్జించు వైద్యులు

నచట లేరు। మితిలేనిటంకంబు నతికిబంగారంబు హరియించు కమసాలు లచట లేరు। ఇరుతట్ల సన్ననూలిడి మధ్య ముతక నూలమరించు నేఁతగాండ్రచట లేరు। మేతలేకున్నను మీసముల్ దువ్వుచు నలరెడి బొందిలీ లచట లేరు। పరమభక్తులమని పలుకుచు నిశల వేశ్యలఁగూడు హరిదాసు లచట లేరు। తలఁపఁగా దైవవిత్తంబు హరించెడి యర్చక వైష్ణవు లచట లేరు। ఉతుక వేసిన బట్టలోక కొన్ని హరియించియిచ్చెడి చాకివాండ్రచట లేరు। నీవు మీరనక ముభావంబుగా మాటలాడెడి వెలమవారచట లేరు। 'నేచరేస్పృష్టి' యాలోచింప 'గాడ్డు' లేఁడని యెడి నాస్తికు లచట లేరు। హరికథల్వినుచు,, ''లైలైమొనదా'' యని గడియారముల్వాచువా రచట లేరు। తప్పు సాక్ష్యంబులు చెప్పి పత్రంబులు రచియించు కరణంబు లచట లేరు। హస్తంబుపైవేసి యప్రమాణముఁ జేసి వ్యవహరించెడి వేశ్య లచట లేరు।

గీ॥ దుర్జనుల మానసములకుఁ దోమరమ్ము
అఖిలసుఖదమ్ము సిరులకు నాలయమ్ము
రాజులకు సొమ్ము విద్యావిరాజితమ్ము
చూపరులకిమ్ము ఘననిమధాపురమ్ము॥

మరియు,

సీ॥ చదువరులయి మంచిజావళీల్పాడుచు విటులకు జాబులు వేయువారు। అడ్డబాసలఁదీసి యద్దమ్ములోఁజూచి యిది యందమని మదినెంచువారు। పసపుమోమున రాయఁబస చెడునని మాని బొట్టు చుక్కలరీతిఁ బెట్టువారు। తాము విటులఁగూడుతఱిఁ దమవారు చూచిన దొంగలని గోలచేయువారు। మామూలు కుబుసముల్మాని విచిత్రమా కుచ్చిళ్ల రవికలఁగోరువారు। పిన్న పెద్దలరాక నెన్నక తమవీధి చావిళ్లలో సభ ల్జరుపువారు। కొప్పపెట్టుటమాని కొసలు మీఁదికిఁదేల్చి ముచ్చటల్వేల్మొల్లు ముడుచువారు। పదిమంది బిడ్డలఁ

బడసిన తల్లులై కచ్చలు బిగియించి వచ్చువారు। ముఖకాంతి దొరగిన ముసలమ్మలై జడల్గట్టి పాములగతిఁ జుట్టువారు। బిందెకేలునఁబూని సంజెవేళల విటుల్మొక్కువఁగను రీతిఁదక్కువారు। నగలు పెట్టనిభర్త తగఁబిల్వఁ గేల్సిమ్మి ముసుఁగిడి భువిఁబడి మూల్గువారు। రాగిడీల్విరమున రాణింపవని చిన్ననాగరంబులనుంచి నడుచువారు। పతి బహుకష్ట ముల్వడి గడించినసొమ్ము తెచ్చి చాటునఁ దల్లికిచ్చువారు। అగ్ని సాక్షిగఁ బెండ్లియాడిన పెనిమిటిన్విడిచి పుట్టింటికి నడుచువారు। భర్తరాకున్నను బరపురుషులఁగూడి తీర్థయాత్రిలకంచుఁదిరుగువారు। అడ్డబాసలుగాజులందెలుఁబవడముల్ పూసలుమోటుగాఁబోల్చువారు।

గీ॥ తిండి మగనికి ముందుగాఁదినెడివారు।
అత్తమామల నెత్తిపై మొత్తువారు।
ముంగురులఁగత్తిరించుక మురియువారు।
గానరారెందు నిషథానగరమునందు॥

ఈ సీసమాలికల రెండింటిని బ్రతిపాదమును దనకీఘుగొంతు కతోఁగొంచెము వెలితిగాఁ గాసంతయుపస్వరమున రాగమును నక్ష త్రిమండలమునకు విసరుచు నచ్చటనే గుడుగుడుగుంచము లాడించుచు సంగతులపై సంగతులతో హుటాహుటి నెక్కుచుఁ దిక మకగా దిగుచుఁ దనసంగీతవిద్యాజ్ఞానమును సభాసదులకుఁ దెల్లంబగునటులఁ బాడుచుఁ బాడిన ప్రతిపాదమునకుఁ బ్రతిపదార్థవిశేషార్థ తాత్పర్యములతోఁ జెప్పుచుండెడి యాశధరుని జూచి సభలో రొసరొసలు ప్రారంభమైనవి. నలుగురైదుగురు యువకులు లేచి నిలువబడిరి. వెంటనే గుబగుబలాడుచుఁ గొందఱు లేచిరి. కూర్చుండుఁడని కేకలు వినఁబడుచున్నను శ్రోతలుద్రేకమున లేచుచుండిరి. చాలసందడిగా నుండెను. నిలువఁబడిన జనులందఱు

గథకునివైపుఁ జూచుచుండిరి. కథకునియొద్ద నిలువఁబడిన యువతు
లలో నొకఁడు "అయ్యా! మీరు వాక్రుచ్చునది హరికథయా?"
అనెను. అంతఁగథకుఁ, డౌననెను. "నలచరిత్ర హరి
కథయా? హరికథలన దైవమునుగూర్చిన కథలు కావా? హరి
యను శబ్దము సర్పమునకుఁ జెందునుగాన నలుఁడు కర్కోటకుని
వలన మాఱురూపముఁజెంది మరల నిజరూపమును జెందుటచే
నలచరిత్ర హరికథయనఁ జెల్లుననియందురా? నాగులను బూజించు
వారు మాత్రము లేరా? యని మీయభిప్రాయమా? ఔరా!
సింహము గుఱ్ఱము కోఁతి పాము కప్ప చిలుక మొదలగువాని కథలు
కూడ హరికథలగు కాలము దాపరించెనా? హరికథలు నీతికొఱకేర్ప
డినవికాని కప్పకూఁతలు హరికథ కాదని నా భావమని యందురా?
అనేక విధములఁ బలికెడి యాకప్ప పలుకులకు మీ కర్థము దెలి
యునా? మీపలుకులకన్నఁ గప్పకూఁతలే బాగుగనుండునని నాయభి
ప్రాయము" అని తాను దెలివిగాఁబలికితినని కాఁబోలుఁ బండ్లన్నియుఁ
గనబడఁ బక్కుననవ్వెను. "జూదకాండ్రిచట లేరని యంటిరికదా?
నలుఁడు జూదరి కాఁడా? జూదమాడి సర్వస్వమును నోడిపోలేదా?
ఓయీ! కథకుఁడా! తలలు బోడులుగాఁ జేసికొని తగుదుమని సభా
మధ్యమునఁ దయితక్కలాడు నీయట్టినీచులు నిమహానగరమున మఱి మన
కైనను గానరారని యోడువలేక పోయితివా? యని యింక నేమేమో
యనఁబోవుచుండు సమయమున విఘ్నేశ్వరుని బొజ్జవలె బొజ్జగలిగి
మసిబొగ్గునుబోలు శరీరచ్ఛాయ యొకవింత సోయగ మీనుచుండు
మూఁడుగజముల పొడుగుగల యొక మనుజుఁడు తనకన్నఁగొంచెము
పొడుగుగానున్న సన్ననిచేతికఱ్ఱ నొకదానిని బట్టుకొని యచ్చటికివచ్చి
"గొంతు బొంగురుపోవ శాంతింపుఁడు శాంతింపుఁ డని నేనెంత
యఱచినను యూరకుండరైతిరి. నాయిష్టమైన కథనేదియో చెప్పిం

చుచున్నాఁడను. ఆయనకుఁ దోఁచిన దేదియో యాయన చెప్పు చున్నాఁడు. వినదలఁచిన యెడల వినుఁడు. లేనియెడల వెడలిపోవుఁడు. అంతియేకాని వాగ్వివాదములను బెంచుకొనినయెడల నిసుమంత యైనఁ బ్రయోజనము లేకపోవుటయేకాక పైపెచ్చు నాకట్టిపోటులు కావలసివచ్చు" నని పెద్దగొంతుతోఁ బలికెను. పురుషుల యొత్తిడి కాఁగఁజాలకయో! కథకుఁడు స్త్రీ చర్యలను నిందించెననియో! వాగ్వివాదములుపోయి కఱ్ఱసాములక్రిందకు దిగినయెడలఁ దాము కూడ భాగస్వాములు కావలసివచ్చుననియో! మఱెందుచేతనో కాని సభాస్థలినుండు స్త్రీ లందఱు నొకరివెంట నొక రరుగుచుండిరి. వాగ్వివాదము లడఁగి యెడలు పెట్టునని భయపడియో! నివసభాపుర జనులనుబోల్చి తమ్మే వెక్కిరించెనను నీసుననో! ముద్దుమొగ ములుగల యాముద్దుగుమ్మ లరుగుచుండఁదా మా సభయందుండుట కిష్టములేకనో యెమా యువకులు సణుగుకొనుచు గొణుగుకొనుచు సంప్రతించుకొనుచు సంపుటించుచు స్త్రీల ననుగమించి ప్రక్కనున్న యొక హరికథాశాలయందుఁ జేరిరి. కాఱునలుఃపుగల యాకార్య నిర్వాహకుని పలుకులయం దసూయజనించి యచ్చటనుండు యువ తులును యువకులును జనుచుండ నొకచ్చటనుండుటకు మనస్క రింపక వారరిగెడి హరికథాశాలదగ్గఱకుఁ జేరితిని. ఆశాలకుఁదూర్పు భాగమున విఘ్నేశ్వరప్రతిమ నొకదాని నలంకరించి యా విఘ్నేశ్వ రునకు దగ్గఱగా మూఁడుబల్ల లుంచఁబడెనుగాని బల్లలపై మనుష్యు లను మాత్రి ముంచరైరి. శాలయంతయు జనులచేఁగ్రిక్కిఱిసియుం డెను. శ్రోతల కాశాలయందు స్థలముచాలకపోవుటచేఁ బ్రక్కనున్న మార్గమునఁగూడఁ జాపలనుబఱచుచుండిరి. చాపలనుబఱచు టాలస్య ముగ జనులు చతికిలఁబడుచున్నారు. విఘ్నేశ్వరుని కెదుఱుగానమర్పఁ బడిన బల్లప్రక్కనున్న బల్లపై నొక మానిసి కూర్చుండి తనచేతనున్న

ఫిడేలును 'కుయ్ కుయ్' మనిపించుచుండెను. రెండవ ప్రక్కబల్లపై మృదంగముంచి యొకఁడు 'టంగ్ టంగ్' మనునటుల నా మృదంగమును దన చేతితో బాదుచుండెను. గలగలలాడు కరకంకణములతో మిలమిలలాడు కంఠహారములతోఁ గలకలలాడు ముద్దుమొగముతోఁ తళతళలాడు మొగము మెఱుఁగుపొడి రాయఁబడిన చెక్కుటద్దములతోఁ దీరుగాఁదీసిన వలపలి పాపటతోఁ బాదములవఱకు వ్రేలాడు బనారసుచీర కుచ్చెళ్లతోఁ జామనచాయగల యొకలేమ తనకంఠహారములు సవరించుకొను నెపమునఁ బైఁటసవరించుకొనుచు హంసగమనమున మధ్యనున్న బల్లపై నధిష్ఠించెను. ఆమె వచ్చినవెంటనే ఫిడేలు స్వరముల నుద్ఘోషించుచుండెను. మృదంగము మిక్కిలిగా మొఱుఁగుచుండెను.

బల్లపైఁగూర్చుండిన యామె నిలచి,

ఉ॥ క్రూరులు లెక్క కెక్కుడయి కుంభిని జెట్టలు సేయుచుండఁద
ద్భారముఁదీర్ప నెంచి యదువంశమునం దుదయింపుడంచు బ్రం
దారక సంఘమున్గని ముదంబున నాజ్ఞయొసంగి తాను బొ
ల్పారఁగ దేవకీతనయుఁడై జనియించిన కృష్ణుఁగొల్చెదన్॥

అని భగవంతుని బ్రార్థించుచుండఁ (గణపతి కభిముఖముగాఁ దిరుగుమని సభలోఁ బలుకులు) దైవప్రార్థనాయత్త చిత్తయగుటచేఁ గాఁబోలు! సభాసదుల పలుకులఁ బాటింపదాయెను. తరువాత నాలేమ యొకపద్యమును బాడెను గాని యాపద్యము నాకు జ్ఞప్తియందుండక భావముమాత్రము నాహృదయవీథిని బరుగిడఁజొచ్చెను. "ఆడుదానను. అనాథను. విద్యాగంధమెఱుంగని దానను. సకల విద్యానిధులగు మీరు నాతప్పులను నొప్పులుగా భావింపఁగలందులకిదే మీకు నమస్కరించుచున్నదానను." వింటిరా యామెయభిప్రా

యము. ఇప్పటికైనను యీమె హరికథను జెప్పవని తలంచితిరా ? (తలంచితిమని సభలో కేకలు) అనంతర మాభామ—

'ఆపురంబు శ్రీదేవికిఁ గాఁపురంబురా' అను కీర్తనఁ బాడుచుండెను. సభలోనుండి లౌడర్, అనుపలుకులు వినవచ్చుచుండెను. కీర్తనముగిసినవెంటనే మద్దెల మ్రోతయునాఁగెను; గాని ఫిడేలుమాత్రము సరిగా సరిసరిగా మరిసరిగా యని పలికి మాత్రమాఁగెను. ఆఫిడేలు యొక్క యభిప్రాయము కొంచెము హెచ్చుగాఁబాడుమని కాఁబోలు ! బడిపిల్లవాఁడు పాఠముఁజదువునటుల కొకంటి పాటవలెఁ బుస్తకమున నున్నటుల హెచ్చుతగ్గులులేక పదవిచ్ఛేదనమైన లేక తగ్గుస్థాయిని పలుకఁజొచ్చెను. కార్యనిర్వాహకుఁడు కాఁబోలు ! ఒక పూలహారముగొనివచ్చి యామెమెడలోవైచెను. "ఎవనిచేతనో పూలహారము వేయించుకొనిన దేమిరా ?" యని యొకఁడు ప్రక్కనున్న తనస్నేహితునడుగ "నీ కాయచ్చెరువెందులకు ! ఆ పెయాటవెలది" యనియాతఁడు ప్రత్యుత్తర మిచ్చెను. స్పష్టముగా వినుపింపక పోవుట చేతనో ! ఆకాశమున మేఘములావరించి యుఱుములు మెఱుపులుఁ బ్రారంభించుటచే వర్షము వర్షించుననియో ! గడియకొకసారిఁజూచిన కథకునివలె నీమె చిందులు ద్రొక్కుచుండుట లేదనియో ! నిద్రాసమయమగుటచేతనో ! స్త్రీలుఁ బురుషులుఁజాలమంది సభాస్థలినివదలి తమ తమ తావులకుఁ జనుచుండిరి.అటులాసభాస్థలిని వదలి పోడలువారినిఁజూచి "శుద్ధమూర్ఖులకును వెట్టిగొల్లలకును బంబనాదములు రుచించునుగాని హరికథలు రుచింపవు" అనెడి భావమిచ్చునొకకీర్తన నా కథకురాలు పాడెను. ఆహా ! ఈ గుణము హరికథలు వ్రాయువారికే యుండఁగా నొకానొక యబల యాటవెలది పాడినదనినఁబాటింపఁదగినదా ? కుటిలపువానికి గూనును గుణ్ణము నెక్కువానికి మూలశంకరోగమును ఱాలఁ జెక్కువానికి క్షయరోగమును వణిజునకు గండవాత

మును నింగొకనికి నింగొకటియు మతియొకనికి మతియొకటియు వేఱొకనికి వేఱొకటియుఁ గలుగునటుల హరికథఁ జెప్పువారు తామే మహావిద్వాంసులమనియుఁ దమకన్న నెక్కువవారు లేరనియుఁ దాముచెప్పెడి కథలు వినువారల్పజ్ఞులనియు శుద్ధమూర్ఖులనియుఁ దలచుట స్వభావసిద్ధమైన యాచారముగానున్నది. భక్తిరసమట్టె యంకురించి యట్టె విజృంభించి యట్టెఁ దీగ ప్రాకి యట్టెపువులవలనైవిచి యట్టెపుష్పించి యట్టె దానిపరిమళము భూమ్యాకాశములను వ్యాపించునటుల ద్రష్టల మానసంబు భక్తిరసంబున మునుఁగ నింద్రియములు చైదములేఁదక్క హరికథలఁ జెప్పువారున్నచో నెవ్వఁడాసభాస్థలిని వదలివెళ్ళఁగలఁడు? తమ పలుకులను వినక వెడలెడివారందఱు మూర్ఖులని తలంచుట శుద్ధమూర్ఖులలక్షణము. నిద్రఁబోనున్నవాఁడు కుక్క మొఱుఁగుటను విని యెంతయసహ్యపడునో కుక్కకేమి తెలియును?

మెఱుఁగుఁబెట్టిన బంగారునగలవలె నాపందిరియందిప్పుడు యువకులును యువతులును మాత్రము మిగిలియుండిరి. యువకులు తమ మీసములను మెలివైచుకొనుచు నొకకంటఁ గథకురాలిని నొకకంట యువతుల ముద్దుమొగంబులను జూచుచున్నారు. బట్టతడుపు వానజల్లు మాత్రము కురిసెను. పాప మాకథకురాలి మొగముపైఁ బందిరినుండి రెండుచినుకులుపడి దాపలిబుగ్గపైనుండు 'ఫేసుపౌడరును" గొంచెము చెఱిపెను. పూర్వపరిచితులో స్థానపరిచితులో కాని యువకులిద్దఱాగథకురాలి వెనుకవైపునకువచ్చి పలుకరింపఁ జిరునవ్వుగల మొగముతోఁ గ్రేఁగంటిచూపులనెడి పూలహారములను వారిమెడలయందుంచి కూర్చుండుఁడని కనుసన్నఁ జేసి తాఁ జెప్పుచున్న ద్రౌపదీ మానరక్షణమను కథాప్రసంగములోనికి దిగెను. ఆపెతోమాటలాడవలెననియో! ఆపెతమమనంబు లాకర్షిం

చుటచేతనో కాని చైదముల దక్కినవారివలె యామెయుండినబల్లపై విఘ్నేశ్వరుని కెదురుగా వారిరువురును గూర్చుండిరి. తనకొంప మున్గినటుల సమయమునకే వర్షమువచ్చెను. ద్రౌపదీమానరక్షణమును జెప్పుచున్న యామె తన వస్త్రరక్షణముఁ జేసికొనవలసినంత వర్షమువర్షించెను. గాలివానవచ్చుటచే కథమానెనను సామెత యాదినమునఁ బ్రత్యక్షముగాఁ జూచితిని.

కాని బ్రహ్మనాయుని ధర్మమార్గాచరణ మన కండలికి నాటంక దాయియై మనకోడనేయుండక మనపల్నాటి కంతటికిం బ్రాణోప ద్రవకరమై వేధించుచుంట నీవెఱుంగనిదికాదు. దాని దాఁటవేక లోలోన మిడుకవలసివచ్చినది. అది నీవెఱింగియుండియు

చ॥ కినుకమెయిన్ క్షణక్షణము గెల్తును గూల్తును శత్రుకోటి నే
నని ప్రతిన ల్పొనర్చుచు మహోర్భటవృత్తిఁ బ్రయాణమైనచో
ననిశము బ్రహ్మనాయఁడకటా! మదిఁబొందెడివంత నెంతయే
నినుమడి సేయురీతియగు. నింతయెఱుంగవె. బేలవైదువే.

సూర్న:- బావా! సత్యము సత్యము. అదియే యింతవఱకు నన్నగారికి విన్నవించుకొనుచుంటిని. వారు వీరాగ్రహావేశులై నామాటఁ బాటింపక పెద్దన్నగారి వంతకుఁ గారణభూతులగుచుండిరి.

పేర్న:-ఏమిబావా! మాయన్నగారు ఖేదముగూడ నెఱుంగుదురా? ఏమి చిత్రము!

సీ॥ బాలమర్త్యవుల బాధింప శోధించి
నిలువున మెడఁబట్టి నెట్టినపుడు
కోడిపందెముఁబెట్టి రొూడించి మాయచే
నన్యదేశంబుల కనిచినపుడు
ఘోరాటవులలోనఁ గ్రుమ్మఱఁగాఁజేసి
మొనలేనికష్టంబు లిడినయపుడు
మంత్రాదివలసలో మమ్ములఁ బఱిమార్చ
పనికిఁ గిరాతులం బంపినపుడు
వంతయేయున్న వారల వైరబుద్ధిఁ
దలఁచి మన రాజ్యమొసఁగఁజే తాల్మివిడిచి
కలికికరవాలముల వారి నఱకైచి
మనములం గల క్రోధంబు మాపినేయు.

మఱియు నాగసాని యానాఁడల్గురాజుకడఁ గొండెములఁజెప్పి తత్ప్రభువు మనస్సును మరలించి తన్మూలమున నతనికి కాలమృత్యువు దెచ్చిపెట్టినపుడును నలసింగునకు ఘోరాటవులలో విందొనర్చి మాయలమంచి వానిని వశవర్తిం జేసికొని పిదప మంత్రిపద మాక్రమించుకొని మనకును మనవారికి నింతటి విపత్తులఁదెచ్చిపెట్టినపుడును దనకు విషాన్నమే పెట్టి చంపఁ బ్రయత్నించినపుడును గోడిపందెము వేళ మనకోడికిఁ గట్టుగట్టించి కపటంబునఁ జంపించినపుడును శాంతించి యూరకుండఁబట్టికాదే గోటఁజిమ్ముఁదగువనికి గొడ్డలినుపయోగింపవలసివచ్చుటయు నొక్కొకవేళ నాగొడ్డలిగూడ మొక్కవోవునేమోయని భయముగలుగుటయుఁ దటస్థించినది. వారి హైదవము లను పంకిలములో నాపాదమస్తకము మునిఁగి ప్రాణములే పోవునేమోయను సంశయముకలిగినప్పుడుగూడ దయాదాక్షిణ్యము లెన్నుచు మనల సర్వవిధముల బంధించిన యీయనఘుని పెత్తనమునకు వెక్కసపడవలయునా ? కాలగతికి దుఃఖింపవలయునా ?

కొమ్మ:-చిన్నిబావా ! ఎన్నడును జిన్నవెత్తు మీయన్నగారి కెదురాడియెఱుంగని నీవు హద్దుమీఱి ప్రవర్తించుచుంటివికదా ! పెద్దలఁ దృణీకరించి క్రుద్ధతమై రద్దిపాలగుట బుద్ధిమంతుల లక్షణమా ?

చం॥ మనవలెఁ బౌరుషంబు నభిమానము నాతఁడు లేనివాఁడా? చే
తను ధరియింపఁడే మఱియు దారుణభీకరఖడ్గరాజముఁ
గనుగొననేరఁడే రిపుల కార్యసమర్థత ? నట్టిధీరుఁడే
మని వెనుకాడుచుండెనో కటా ! తలపోయ వదేమిపాపమో ॥

ఆయనగారి మనం బతిగాఢమై నిరుపమానలౌకికజ్ఞానపరిపూర్ణమై రాజనీతిభరితమై నిర్మలవైరాగ్య విస్తరమై భూతదయాపరతంత్రమైనదిసుమీ. అట్లయ్యు వీరుఁడు కాదందమా. కాదు. అన

పీలు లేదు. ధర్మపద్ధతి జగము లెత్తివచ్చినను వెనుకంజ వేయని ధైర్యశాలి- సంగరంబున గంగాధరునసైతము భంగపఱుపఁజాలు సమర్థుఁడు- సమయమువచ్చిన వీరభద్రుని తేజంబుగూడ భద్రపఱచునంతటి రౌద్రమూర్తి. అట్టివాఁ డేకారణంబున నింతవఱకు శాంతివహించి యుండెనో యూహింపఁజాలక యడుగడుగునకు నురుకులువెట్టుట వెకలితనముగా నుండదే. అన్నగారియాజ్ఞ కడుగుదాటనివారని మీ రిదివఱకు గడించినకీర్తిని నేఁటితో నశింపఁజేయునుంటివా ? చాలుఁ జాలు. ఇంతటనైనను శాంతించి నాయుని కార్యకరణ మేవిధిగానుం డునో కనుగొని యతని యిష్టానుసారము ప్రవర్తించుట సమంజసము.

పేర్ని:- బావా వారియుద్దేశ మిదివరకే తేటపడియుండ నింకను గను గొనునది యేమియున్నది ?

ఉ॥ ఏటికిబావ ! యుద్ధమున కియ్యకొనం డెటు బ్రహ్మనాయుఁడీ
పాటిగ శాంతినూని వనవాసముసేయుచు నెల్లకాలముం
గూటికి గుడ్డకుం దొలఁగి కుందుఁడటంచు విధించుఁగాని తాఁ
బోటుదనంబుఁజూపఁ దలపోయఁడు. వ్యర్థపువాంఛ లేటికిఁ ?

కొమ్మ:-ఓయీ ! ఎల్లకాల మొక్క-టేరీతి నుండునా ?

సూర్ని:-అన్నా ! ఈసంపన్నగృహస్థునిమాట మీ రుఁదగినదికాదు సుమీ ?

పేర్ని॥ తమ్ముఁడూ! మీరందఱు నొకబడిలోనివారకారే ? నన్ను విశ్వసించువారెవరు ? అయినను నేను గాదననేల. కొమ్మరాజా ! నీనియోగ మేమియో త్వరగా నిర్వర్తింపుము. అమ్మా! భరత మాతా ! నీవిట్టిశాంతస్వరూపులఁగనుటచేతనే నీకుఁ గష్టంబుల మీఁదఁ గష్టంబులు కలుగుచున్నవి. పల్నాటిరాజ్యలక్ష్మీ ! నీ కుమారుల పౌరుషానలం బిట్లు చల్లార్ప నీవే యత్నించి నచో నీకు సౌఖ్యము లలవడుననుమాట యుండునా ? వీర

కుమారులారా! మీపరాక్రమంబులం గనఁబఱచు సమయ మిఁక రాదు పొండు.

చ॥ విరివిగ శత్రురక్తమును వేడ్కను గ్రోల లభింపదాయె. నీ
పిరికినరాధమాధముని పెంపునఁజేరుటచేత నంచు నీ
వరయఁగఁబోక నాపయి దయామతి నించుక దాఁగియుండుమీ
తరుణము వచ్చినంతనె యథావిధిఁ గోర్కెను దీర్తు ఖడ్గమా!
(కత్తి ఒరలో నుంచి విసుగు చెందును.)

కొమ్మ:- నాయుఁడుగారింటికి నీతో మాటలాడనుండి నీ కొఱకై నన్నుఁబనుప వచ్చితి. ఇంతకే కాలహరణమైనది. మలిదేవ భూపతిసహితుఁడై నాయుఁడు మనకొఱకై వేచియుండును. రమ్ము పోదము.

పేర్మి:- బావా! నన్ను బాధింపకుము- నే వారిమొగముఁ జూడఁజాల. నీవేగి వారిసంకల్పమేదియో యెఱింగివచ్చి ... ...

కొమ్మ:- అయ్యో! మరలఁ బెడదారికిఁ బోవుచుంటివా? నీవు రాక తప్పదు. నిన్నుఁ బ్రత్యేకముగా రమ్మనికోరుటలో వేఱొక రహస్యము గూడఁ గలదు.

పేర్మి:- బావా! రాకతప్పదందువా? కానిమ్ము. నిండ మునింగినఁ జలి యుండదుకదా! నీయిష్టమే కానిమ్ము పోదముపద.

(అందఱు నిష్క్రమింతురు)

ద్వి తీ య ర ం గ ము.

ప్రదేశము - మండాదిలో మలిదేవునికొలువు.

[మలిదేవుఁడు బ్రహ్మనాయుఁడు పేర్మిఁడు కొమ్మరాజు ప్రవేశింతురు.]

పేర్మి:- (తనలో) వీరి యభిప్రాయము కనుఁగొనువఱకు నేనేమియు మాటలాడరాదు.

మలి:- ఆర్యా! ఏమనియెదవు? సంధియా? రాయబారిని బంపెదనం దురా? ఇదెక్కడియోజన? అక్కటా! దుర్భరము.

ఉ॥ నిర్భయమౌ ప్రవృత్తి నవినీతుల ఘోరరణాంగణంబునం
దార్భటిఁ జంపి వేగ జయమందఁ దలంపక దీనవృత్తిపై
గర్భవనీపక ప్రజలకైవడి వేడుకొనంగఁ జెల్లునే?
దుర్భర మింతకుం గలదె? దోర్బలు లీపని మెత్తురే మదిన్.

పేర్ని:- (తనలో) పిల్లవాఁడైన సితఁడు చక్కనిమార్గ మరసినాఁడు.

బ్రహ్మ:-వీరవరులారా! మీ యందఱిమనంబులు నతిక్రోధరసపరిపూర్ణంబులగుట నామాటలు మీకు విరుద్ధంబుగాఁ దోఁచునను టకు సందేహంబులేదు. కాని కష్టమైనను సుఖమైనను భరించి వినుదురను నమ్మకమున నుంటి. వైరు లెంతయుక్కుమిగిలి నిక్కపడుచుండినను సామంబున వారి నడవడిని జక్కఁజేయఁ జూచుట లోకసమ్మతము.

మలి॥ తండ్రీ? అది మంచివారిపట్ల నుపయోగ పరుపవలసిన మార్గము. దేశద్రోహులచెంత నీవిధానము సరిపడదు. ఇది వఱకు మీ రెన్నిప్రయత్నములఁ జేసియుంటిరి? ఫలముండెనా? ఇప్పు డంతకుమించి యుండునా?

బ్రహ్మ:- బావా! అనరాదుకాని మీ యప్రస్తుతోద్యమము వీరజన సమాదరణీయము కాదు. అల్పుఁడని పేర్నిమాటల నింత వఱకుఁ ద్రోసిపుచ్చుచుంటివి. ఆ పాపమతులు గావించుచున్న దేశద్రోహము సహింపఁదగినదియా? మఱవఁదగినదియా? ఆత్మ లాభంబునకై రాజును దన చేతి కీలుబొమ్మగతిఁ జేసియాటలాడించుచు నప్రతిహతానివార్యాధికారముఁ జూపఁదొడంగిన నీచాత్మురాలి నుపేక్షింపఁ దగునే? అయ్యో! ఇంత యోజింపఁజాల కుంటిరికదా! మీశాంతిగుణమే వారల యతిశయంబునకు

హేతువైనది. లేకున్న వారెంత. వారి యధికారమెంత. వారి బ్రతుకెంత. మీ రేమైన ననుఁడుకాని యీ దేశద్రోహుల పేరు దలంచినమాత్రంబున నెట్టివారికిఁగూడ నొడలు క్రోధాగ్నిదందహ్యమానము గాకమానదు. మేటిపల్నాటిపై భవమును బూడిదెపా లొనరింప బద్ధకంకణులైయున్న ద్రోహులఁబట్టి సంహరించి వారి రుధిర మీపల్నాటిలో సెలయేఱులరీతిఁ బాఱునటులఁ జేసి దేశమాత సంక్షోభము మాన్పి చిత్తశాంతిఁజేసెదము. లేకున్న వీరులను భీరులఁగామార్చి టక్కరిముండకు లొంగఁజేసితిరను దుష్కీర్తి మిమ్ముఁ జుట్టుకొనకమానదు.

బ్రహ్మ:- ధీరాగ్రణీ ! చిన్నవారలకుం గలుగు విపరీతపుటూహాలే మీకును దోఁచినందుల కాశ్చర్యమయ్యెడిని. క్రోధము సర్వానర్థములకు మూలకారణమనియు మన ప్రస్తుతకార్యమునకు విఘ్నప్రదమ్మనియు భీకరజనమారణహేతువనియు దేశసంక్షోభమునకు మూలకందమనియు నెఱింగిన నీవుగూడఁ బెడదారులఁ ద్రొక్క మేలగునా ?

ఉ॥ పల్లెల నాఁడు నేఁడు పడుపాట్ల నెఱుంగక కాదు. దాస నా
యుల్లము పెల్లుదుఃఖమున నుయ్యెలలూఁగక యుండలేదు. భూ
వల్లభ ! కాని దేశ మనివారితకష్టము లొందకుండఁగా
జల్లని మార్గ మారయుచు శాంతివహించుచు నున్నవాఁడఁజూ॥

అందులకై మీ కింతగాఁ జెప్పవలసివచ్చినది. మనము త్వరపడి పోరితంబున కాయత్తపడిన మనకే జయము చేకూరునను నిశ్చయమెక్కడిది? మనక్రోధముకొలఁది ముందువెనుక లరయక ప్రవర్తించిన నెట్టియనర్థములొదవునో వేఱుగా నిరూపించి చెప్పవలయునా! మీరుమాత్రము యోజింపకుందురా ? యోజింపలేనివారా? నామనోనిశ్చయమును మీ రింతవఱకు గ్రహించినట్లు కనఁబడదు.

శేర్ని-(అసూయతో) గ్రహింప కేమి? అంతయు గ్రహించియేయున్నాము.

మ॥ కలకాలం బొకతీరుగా నిటు మహాకష్టంబులం బొందుచున్
బలదర్పంబు లడంగ భూరియశముం బాథోధిపాల్చేసి తు
చ్ఛులనున్ మ్రొక్కుచు హేయపుం బ్రిదుకుచే శోకింపఁగం [జూచు మీ
తలఁ పెవ్వార లెఱుంగకుండి రనఘా! తర్కింప వేయేటికిన్?

బ్రహ్మ:- తమ్ముఁడా! మీ కందఱికి నాదారి విరుద్ధముగాఁదోఁచునని కూడ నెఱుంగకపోలేదు. అందఱిలో నీవొక్కరుఁడవు ఖడ్గవాదివగుట ముందువెనుక లరయఁజాలవు. మన శౌర్యవిజృంభణంబున కిది యదనుగాదు. అందుచే

కం॥ నాదారి నీకు నిజముగ
మోదావహమంచుఁ జెప్పఁ బోవను గానీ

శేర్ని:- ఏదారి దలఁప నేటికి
గోదావరిఁ జూపుచుండఁ గోవిదముఖ్యా!

శౌమ్న:- బావా! నీ చిన్నతనపుఁ జేష్టలు మానవైతివి కదా! నాయుఁడుగారి ముఖ్యోద్దేశ మేమియో వెలువడనిమ్ము. నీకింత లోఁ ద్వరయేల.

బ్రహ్మ:- అయ్యలారా! మన మింతవఱ కెద్దానికి జంకి యీభూపతి కండగానుండి బహుకాలము ప్రవాసమొనరించుచుంటిమో యట్టిధర్మమునకే బద్ధులమై రాజలోకంబు మెచ్చునట్లు మన యుద్దేశ మెఱింగించి దాయభాగ మనాయాసముగాఁ గైకొననుంటి. అందులకై సంధి ముందుగా నుత్తమరాజధర్మమగుట దానికై ప్రయత్నించుచుంటి. అట్లుచేయక మొదటినుండియు యుద్ధమే ప్రశస్తమార్గమనుట నామతముగాదు. సాధుజనులందఱిమతముగూడఁ గాదనియే నాదృఢాభిప్రాయము. ఎంతటిధీరులైనను దేశకాలపాత్రంబు లెఱింగి నయభయములఁ

గార్యమును సాధించుకొనకున్న దేశంబునకు మేలొనరించు టకుమాఱు కీడుఁ జేసినవార లగుదురు. అందులకనియే పెద్దలు సకలలోకజయానుకారివై సంతోషదాయకమై సర్వ సుఖప్రదమై యనన్యసామాన్యమైన శాంతిమార్గ ముపదేశిం చిరి. ఆమార్గ మనుసరించిరయే.

ఉ॥ మున్నల పాండుపుత్రకులు పూర్ణబలాధికులయ్యు శాంతులై
వెన్నుని సర్వశాస్త్రచయవేత్తను సంధి యొనర్పఁ బంపరే.
ఎన్నఁగ వారికీర్తి కొకయించుక లోపము వచ్చెనే. రణం
బన్నను వెన్నుఁజూపిరె. జయంబును గాంచరె సంగరస్థలిన్.

మలి:-ధీవిశాలా! మీ యాదేశములు శిరసావహింపవలసినవే కాని శ్రుతిమించి రాగమునఁబడినట్లు దేశానర్థము పూర్ణముగా సంభవించి యల్లకల్లోలమగుచుండు తరుణమున నిట్టి వేదాంతధోరణి నిరుపయోగముగదా! సన్నిపాతరోగి వేఁడిమందులచేఁ గాక శైత్యోపచారంబులఁ జక్కఁపడఁగలండా. కానిండు. మీయాశయములు మీరెఱింగించితిరి. ఇఁక మాయుద్దేశముగూడ వినుండు. పిదప మీచిత్తము.

చం॥ సైఁచితి మింతకాల మతిశాంతమనంబున. మూఢబుద్ధులా
సైఁచినకారణం బరయఁజాలకపోయిరి. యింక నట్టులే
చూచినలాభమేమి. మనచూడ్కియె యింతకుఁదెచ్చెఁగాన నై
కో చిరగు ప్రపౌరుషము. గోచికి మించుదరిద్ర ముండునే.

పేర్ని:-అధునికపితామహా! మీనిశ్చయ మొకరీతిని మాయాశయ మొకరీతిని నున్నయవి. ఇఁక లాభ మొకింతయులేదు. వినుఁడు

క॥ హరిహరులతోడఁగూడుక
సుర లరిపక్షమున ననికిఁ జొచ్చిన మీ రా
తరుణమున పలదటన్నను
బారిగొన కే విడువ రిపులఁ బార్వాజ! యింకన్.